జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 18-4-2025 పేజీలు : 11

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి
## చట్టం రూపకల్పన

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం
- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కు భూమి పట్టం తప్పనిసరి
- 30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక
- భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు
- అంతర్గాం మండలంలోని బ్రాహ్మణ పల్లి రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

5





జిల్లాలో
32,33,056 పనిదినాలు లక్ష్యం
ప్రస్తుతం రోజువారీగా 23,567 మందికి పని
కూలీలకు 100 రోజులు పనికల్పిస్తూ సుస్థిర ఆస్తుల కల్పన లక్ష్యం

# ఊపందుకున్న ఉపాధి పనులు

కరీంనగర్ : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు జిల్లావ్యాప్తంగా ఊపందుకున్నాయి. మండుటెండల్లోనూ కూలీల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. జిల్లాలో వ్యవసాయ పనులున్నప్పటికీ జిల్లాలో గత నెలరోజులుగా ఉపాధి పనులు జోరుగా జరుగుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో రోజువారీగా 23,567 మంది కూలీలు పాల్గొంటున్నారు. ఏప్రిల్ నెలాఖరు నుంచి మే నెలాఖరు వరకు రోజువారీగా 35వేల మంది కూలీలు పనులు చేయనున్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదకూలీల కుటుంబాలకు 2025-26లో 100 రోజుల పని కల్పిస్తూ సుస్థిర ఆస్తుల కల్పన, గ్రామీణ పేదల జీవనోపాధుల వనరులను శక్తివంతం చేసేందుకు పనులు ఎంపికచేశారు. ఈ పథకం కింద పలు రకాల పనులు చేపట్టనున్నారు. కూలీలకు తగినట్లు నైపుణ్యంలేని పనులను, గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ, పనులను గుర్తించి బడ్జెట్‌ను రూపొందించారు.

## పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

- రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్
-ఏప్రిల్ 30 వరకు ఎల్.ఆర్.ఎస్ చెల్లిస్తే 25 శాతం రాయితీ అమలు
-ఎల్.ఆర్.ఎస్ ఫీజు వసూలు పై అధికారులు దృష్టి సారించాలి
-ఎల్.ఆర్.ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 17:
జిల్లాలో పకడ్బందీగా ఎల్.ఆర్.ఎస్ అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఎల్.ఆర్.ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

మిగతా 10లో...




## రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యం

కాంగ్రెస్ అంటే జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి అంటే కాంగ్రెస్
పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న: మాజీ మంత్రి జీవన్ రెడ్డి

11



# అంగన్వాడీల్లో ఆటపాటలతో విద్యాబోధన

**- ఆరేండ్ల లోపు పిల్లల్ని అంగన్వాడీలో చేర్పించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**






**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):** అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో ఆరేండ్లలోపు పిల్లలందరినీ అంగన్వాడీల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఐసిడిఎస్, కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యకు ఉపయోగించే బోధన ఉపకరణాలను ఎల్ ఎం డి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీల్లో ప్రతి నెలా ఏ సిలబస్ బోధించాలో నిర్దిష్టమైన ప్రణాళిక ఉంటుందని అన్నారు. చిన్నారుల మానసిక పరిపక్వత కోసం ప్రత్యేకంగా సిలబస్ తయారు చేశామని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు నూతన సిలబస్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అన్నారు. ఆటపాటలతో కూడిన అంగన్వాడీ కేంద్రాల్లో ఆరు సంవత్సరాల లో పిల్లలందరినీ చేర్పించాలని కోరారు. ఈ ప్రదర్శనశాలలో అంగన్వాడీల్లో బోధించే పరికరాలు, నెలవారీగా సిలబస్ వివరాలు, కిచెన్ గార్డెన్ ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ ఏడాది పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన చిన్నారులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడిపిఓ శ్రీమతి, ప్రాంగణం మేనేజర్ సుధారాణి, డిసిపిఓ ఫర్వీన్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన వొడితల ప్రణవ్



**జమ్మికుంట,ఏప్రిల్17( ప్రజాజ్యోతి):** హుజురాబాద్ నియోజకవర్గం లో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య పరీక్షలు చేసుకొని సీఎంఆర్ఎఫ్ నిధుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ...పేద కుటుంబంలో ఉండి పరిస్థితులు బాగోలేక ఆసుపత్రుల పాలైన వారిని సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరసలో ఉంటుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించిన 183 లబ్దిదారులకు,76 లక్షల విలువచేసే చెక్కులను లబ్దిదారులకు స్వయంగా ప్రణవ్ అందజేశారు. లబ్దిదారులు వెంటనే బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి1,500 కోట్ల పై చిలుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని,అర్హులైనలబ్ధిదారులకుఆదుకోవడంలో రాజకీయాలకతీతంగా ఉంటామని,సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో పార్టీ కార్యాలయానికి వచ్చిన వెంటనే అధికారులకు పంపించి చెక్కులు త్వరగా వచ్చేలా కృషి చేస్తున్నామని అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లందకుంట జాతర బ్రహ్మోత్సవాలు దిగ్విజయం

**బ్రహ్మోత్సవాలకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు**

**శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**



**ఇల్లందకుంట,ఏప్రిల్17( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 4 నుండి ఏప్రిల్ 16 వరకు వైభోగంగా నిర్వహించుటకు సహకరించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు ఆలయ సిబ్బందికి భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, ధర్మకర్తలు ధన్యవాదాలు తెలిపారు.. గురువారం ఇల్లందకుంట దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ 13 రోజులు కార్యక్రమాల్లో లక్షల మంది భక్తులు స్వామివార్లను దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావడం సంతోషం అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ, ధర్మకర్తల మండలి తరఫున అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం భక్తులకు మహా అన్నదాన ప్రసాద వితరణ చేసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ యాజమాన్యానికి, కార్యనిర్వాహణాధికారి, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది, వారికి, వివిధ ప్రభుత్వ శాఖలు పోలీస్ ,రెవెన్యూ, మున్సిపల్ ,హెల్త్ డిపార్ట్మెంట్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పారిశుద్ధ కార్మికులు విద్యుత్ శాఖ మంచినీరు సప్లై, ఫైర్ సిబ్బంది, మజ్జిగ పంపిణీ చేసిన వారు, సేవా సమితి మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ప్రభుత్వ విభాగాల వారు తమ యొక్క సిబ్బందితో భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా ఉత్సవాలను విజయవంతం కావడానికి ప్రత్యేకంగా సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు మండల ప్రజలకు దేవస్థానం యొక్క అధికారుల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కృప ఉండాలని ఈ యొక్క కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన భగవత్ భక్తులకు,ధర్మకర్తల మండలికి కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్రెడ్డి, మలేష్,కిషన్ రెడ్డి, లావణ్యశ్రీనివాస్ ,చిరంజీవి,రామ్ రెడ్డి, నాగరాజు,మధుకర్ రెడ్డి,నారాయణ రెడ్డి,రాజేందర్,పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**కోనరావుపేట: ఏప్రిల్.17(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని సుద్దాల పల్లిమక్త కొలనూర్ గ్రామాలలో ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు సెంటర్ ప్రారంభించారు. ముఖ్య అతిధిగా కోనరావుపేట మార్కెట్ కమిటీచైర్మన్ కచ్చాకాయల ఎల్లయ్య గారు ప్రారంభించరూ మధ్య దళారులను నమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలోనే విక్రయించాలని తెలిపారు. ఇందులో ప్యాక్సు చెర్మెన్ సంకినేని రాంమోహన్ రావు మరియు వైస్ చేర్మెన్ కాశవేణి మహేష్మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ తాళ్లపెల్లి ప్రభాకర్ %ూవీజ% డైరెక్టరు ప్రభాకర్ రెడ్డి%ూూజ% డైరెక్టర్ ఎర్రవెల్లి జానకిజాను %వఇ% సర్పంచ్ ఉప్పుల దేవలక్ష్మి శంకర్ గారు హమాలీ సంఘం అధ్యక్షులు ఎగదండి లక్ష్మిను కాంగ్రెస్ నాయకులు బుర్ర రమేష్ బాధవేణి కనకసిద్ధిరాములురైతులుజిఉప్పుల ఆంజనేయులుకుంటెలి రాజయ్యసుంకరి తిరుపతి కుంటెలి మల్లయ్య ఎగదండి మహిపాల్ కుంటెలి ఎల్లయ్య కుంటెలి ఎల్లయ్య అలువాలా సత్తయ్య ఆలువాలా శంకర్ నవీన్పర్శరాములు మరియు బ్యాంక్ సిబ్బంది తదితరులు పాలొగొన్నారు.

# ఖని లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన,ధర్నా



**గోదావరిఖని , ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ పై అక్రమ కేసులకు నిరసనగా ఆ పార్టీ శ్రీను ఋలు శ్రేఋలు ఆందోళనకు గురువారంఆపార్టీనాయకులు కార్యకర్తలు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలు,ప్లకార్డులతో నిరసన తెలిపారు. అక్కడే బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్,నగర అధ్యక్షులు బొంతల రాజేష్,పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రికా కేసులో సోనియా,రాహుల్ పేర్లుచేర్చడం దారుణమని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపిఅధికారంచేపట్టిననుండికాంగ్రెస్పైదాడులు కొనసాగుతున్నాయని,అన్ని పత్రిక నడిచిన విధంగానే నేషనల్ హెరాల్డ్ పత్రిక నడిచిందని,సామాజిక దృక్పథంతో జవహర్ లాల్ నెహ్రూ స్థాపించినప్పటికి కొన్ని ఆర్థిక ఇబ్బందులతో పత్రిక మూతపడి చాలా సంవత్సరాల అయిందని,ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు చర్యలుచేపడుతున్నారనిఆగ్రహంవ్యక్తంచేశారు. దీనినితమపార్టీపూర్తిగా ఒడిస్తుందన్నారు. ఇప్పటికైనా బిజెపి వైఖరి మార్చుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా నిరసనలు,ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో జరిగినఈకార్యక్రమంలో పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు కాల్వ లింగస్వామి,కొలిపాక సుజాత మల్లయ్య,ముస్తఫా,పాతిపల్లి ఎల్లయ్య,గట్ల రమేష్,పెద్దెల్లి ప్రకాష్ తేజస్విని,దీటి రాజేష్,కొప్పులశంకర్,యుగంధర్,సింహాచలం,కౌటం సతీష్,నజీముద్దీన్,కుడిదల శివ,ఉదయ్ రాజ్,దాసరి విజయ్,ఎండి సతీష్,ఫజల్బేగ్,తిరుపతి,గుంపుల తిరుపతి,గడ్డంశ్రీనివాస్,అనుమసత్యనారాయణ,గుమ్మడిరవి,అల్లి శంకర్,మాలెంమధు,కనుకుంట్లరిలశ్రీనివాస్,అనిల్,మహమ్మద్,హైమావతి ,పద్మ,తమ్మెట సప్న పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే ఓట్లు అడగాలి

**- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**

**గోదావరిఖని , ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడుగాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సాధ్యంకాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం చేతకాక స్థానిక సంస్థలు వస్తున్న నేపథ్యంలో జై బాపు,జై బీమ్,జై సం విధాన్ అని కొత్త రాగం ఎంచుకుందని ఎద్దేవా చేశారు.60 సంవత్సరాలు దేశాన్ని పాలించినప్పుడు ఎంతవరకు రాజ్యాంగాన్ని అమలు చేసిందని చందర్ ప్రశ్నించారు.అబద్ధపు పాలన కారణంగానే కాంగ్రెస్ పార్టీదేశంలోరెండురాష్ట్రాలకేపరిమితం అయ్యిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు.త్వరలో ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు.ఇప్పటికైనా అధికార పార్టీ స్పందించి రూ4 వేల ఫించన్,మహిళలకు నెలకు



రూ.2500లు,డిగ్రీచదివిన విద్యార్థినులకు స్కూటీలు,కల్యాణలక్ష్మి రూ.లక్ష తో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని కోరుకంటి హెచ్చరించారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు బాదె అంజలి,నూతి తిరుపతి,నీరటి శ్రీనివాస్,అచ్చే వేణు,ముద్దసాని సంధ్యారెడ్డి,చల్లా రవీందర్ రెడ్డి,తిమోతి,మేడి సదయ్య,దాసరి బాలరాజు,ఓరుగంటి శంకర్,శేషగిరి,దొమ్మటి వాసు ఇరుగురాళ్ల శ్రావన్,సట్టుశ్రీనివాస్,కోడి రామకృష్ణ,కొలుగూరి సాయి,బచ్చాల రాములు,ఆవునూరివెంకటేష్, చిలుములవిజయ్ పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం అప్లికేషన్ గడువు ముగిసినట్లా? ఉన్నట్లా

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):** వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ,వర్గాలకు చెందిన నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తుంది, రాజీవ్ యువ వికాసం ద్వారా ఆర్థిక చేయూత ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానించింది. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాస్ పథకం ఆన్లైన్ దరఖాస్తుల గడువు నిన్నటితో ముగుస్తుండగా మరోసారి పొడిగిస్తున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. కానీ తీరా దరఖాస్తు చేసు కుందామని సంబంధించిన వెబ్సైట్ ఓపెన్ చేయడంతో దరఖాస్తు గడువు 14వ తేదీతో ముగిసిందని, వెబ్సైట్ క్లోజ్ చేశామనే సమాచారంతో నిరుద్యోగుల్లో గందరగోళం ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అర్హులైన ఐదు లక్షల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.అయితే నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవడంలోని పలుసమస్యలను గుర్తిం చిన ప్రభుత్వం తొలుత ఈనెల 14 వరకు గడువు పొడిగించినప్పటికీ చివరి మూడు రోజుల నుండి



సర్వర్ ప్రాబ్లంతో అనేక మంది నిరుద్యోగులు దరఖాస్తూ చేసుకోలేక పోయారు. దీంతో మరోసారి ఈ నెల 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో నిరుద్యోగులు సంతోషించారు. కానీ దరఖాస్తు చేసుకోవడానికి మీ సేవకి వెళ్లి ప్రయత్నించగా సంబంధిత వెబ్సైట్ లో మాత్రం దరఖాస్తు గడువు ముగిసిందని ఉండడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

# గింజ కటింగు లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతాం

**-త్వరలోనే కాలువల పూడుకతీత పనులు..- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**-రైతులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి):** రైతులు పండించిన పంట గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేపడతామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం మండలంలోని చిన్నకల్వల సింగిల్ విండో ఆధ్వర్యంలో దేవునిపల్లె, కొదురుపాక, నారాయణపూర్, చిన్నకల్వల గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఎలాంటి కటింగులు లేకుండా గతంలో మాదిరిగానే ధాన్యం కొనుగోలు చేస్తామని . కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేయడంలో పెద్దపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే గుర్తింపు పొందిందని అన్నారు. ప్రస్తుత పంట కాలానికి సాగునీటి సమస్య లేకుండా చూస్తామని పేర్కొన్నారు.. ఈ దఫా కాలువ చివరి భూములకు సైతం నీళ్లు అందించినట్టు తెలిపారు. ప్రణాళికాబద్ధంగా ఎస్సారెస్పీ నీటిని వినియోగించడం వల్లే ఇది సాధ్యపడిందని పేర్కొన్నారు. రైతులు పూర్తిస్థాయిలో సహకరించారని తెలిపారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ ఈ పంటలకు సైతం సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు గౌరవం పెరిగిందని తెలిపారు. సీడ్ వడ్లకు, పంటలకు డిమాండ్ పెరిగిందన్నారు. రైతులు కచ్చితంగా వడ్ల కొనుగోలు కేంద్రాలలో పొందుపరిచిన ప్రభుత్వ నిబంధనలను పాటించి రైతులు సహకరించాలని



ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్నకల్వల సింగిల్ విండో సొసైటీ పరిధిలోని 9 గ్రామాల లోని 920 మంది రైతులకు కాంగ్రెస్ సర్కార్ అదనంగా అందిస్తున్న బోనస్ ద్వారా (2,58,54,000/–) 2 కోట్ల 58 లక్షల 54 వేల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో అధ్యక్షులు దేవరనేని మోహన్ రావు, చిలుక సతీష్, సీఈవో వలకట్ల. రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ ఎంపీటీసీ పన్నాల రాములు, మాజీ సర్పంచ్ సాగర్ రావు, మాజీ ఎంపిటిసి రమేష్, కాంగ్రెస్ నాయకులు, మాధవ రావు, కొండల్ రావు, సాగర్ రావు, అభినయ్ గౌడ్,మేకల పోచాలు, శ్రీనివాస్ గౌడ్,శ్యామ్ సుందర్ రెడ్డి, తిరుపతి గౌడ్, అజయ్, లింగయ్య, ఎల్లయ్య,సింగిల్ విండో సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఫీజు చెల్లించిన విద్యా ఫౌండేషన్



**చొప్పదండి ,ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలో గీర్వాణి విద్యాలయంలో చదువుతున్న మారంపెల్లి విశ్వక్సేన (ఎల్ కె జి) అనే విద్యార్థికి విద్య ఫౌండేషన్ వార్షిక ఫీజు చెల్లించింది.తండ్రిని కోల్పోయి, తల్లికి దూరమైన విశ్వక్ సేన కు ఫౌండేషన్ ఫీజు చెల్లించడం అభినందనీయమని పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య అన్నారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

**చొప్పదండి,ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాల విద్యార్థి టి. సిద్ధార్థ జాతీయస్థాయి రెస్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ కెసి రావు తెలిపారు. గత అక్టోబర్ నెలలో జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి రెస్టలింగ్ పోటీలలో ఈ విద్యార్థి సత్తా చాటి ఎంపికైనట్లు చెప్పారు. ఈనెల 21 నుండి 26 వరకు న్యూఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటాడని తెలిపారు. సిద్ధార్థ ను డైరెక్టర్ కేసి రావు, ప్రిన్సిపల్ కాళహస్తి, ఎస్వీపి శ్రీనివాస్, జెవిపి ప్రమోదరాజు, ఈనాటి బాలసుందర్రావు, రెస్ట్ లింగ్ కోచ్ వంశీకృష్ణ తదితరులు అభినందించారు.



# లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ నియామకం

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):** లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ నియమాకం చేస్తూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ గా తణుకు మహేష్ అసిస్టెంట్ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ గా కొండ్ర మౌనిక నియమితులయ్యారు. వీరు ఆర్థిక స్థోమత లేని నిందితులకు ఉచితంగా న్యాయ సహాయము అందిస్తారు, కాగా ఇట్టి లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్ ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ గారు మరియు కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు గారు అభినందించారు.





# చైతన్య జ్యోతి జిల్లా సమాఖ్య నూతన పాలకవర్గం సభ్యుల నియామకం పూర్తి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఏప్రిల్ 17 :** చైతన్య జ్యోతి జిల్లా సమాఖ్య నూతన పాలకవర్గం సభ్యుల నియామకం పూర్తయిందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని ఎన్నికల అధికారి గా, జిల్లా సహకార అధికారి కార్యాలయ సిబ్బంది అనూష పర్యవేక్షకులుగా మండల సమాఖ్యలో నూతన అధ్యక్షులు, చైతన్య జ్యోతి జిల్లా సమాఖ్య సభ్యులు అందరూ కలిసి జిల్లా సమైక్య నూతన పాలకవర్గ సభ్యుల నియామకం చేశారు. జిల్లా సమాఖ్య పాలక వర్గం సభ్యుల నుంచి పదాదికారులు గా పాలకుర్తి మండలం నుంచి ఎస్.స్నేహ అధ్యక్షురాలిగా, ముత్తారం మండలం నుంచి జే. శోభ కార్యదర్శి, పెద్దపల్లి మండలం నుండి జి.స్వప్న కోశాధికారిగా నియమితులయ్యారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జె. రవి కుమార్, డిపిఎం కె.రవి, జిల్లా సమాఖ్య సిబ్బంది అన్ని మండల సమాఖ్య నూతన అధ్యక్షులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం పై విస్తృత ప్రచారం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం
- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక
- భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు
- ఎన్టిపిసిలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , ఏప్రిల్ -17:**




నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం పై రైతులకు ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం రామగుండం మండలం లోని ఎన్టిపిసి మిల్లినియం హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఎవరు... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎలా అప్పీల్ కు వెళ్లాలని దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని, సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారి కలెక్టర్ కు అధికారాలను అప్పగించిందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , రామగుండం తహసిల్దార్ ఈశ్వర్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు కృషి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అంతర్గాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఏప్రిల్ 17 :-** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం అంతర్గాం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను, పాఠశాలలో టాయిలెట్స్, కిచెన్ షెడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పాఠశాలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన పద్ధతులలో విద్యా బోధన జరగాలని, పాఠ్యాంశాలు సులువుగా అర్థం చేసుకునేలా వినూత్నంగా బోధించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని టాయిలెట్స్ రెగ్యులర్ గా క్లీన్ గా ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలు ఉండే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నాగార్జున, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు మరమ్మతులు చేపించాలని కలెక్టర్ కి వినతి



**జ్యోతి నగర్,( ప్రజా జ్యోతి), ఏప్రిల్ 17:** రామగుండం ఐదవ డివిజన్లో రోడ్డు మరమ్మత్తులు చేపించాలని కాంగ్రెస్ పార్టీ ఐదవ డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి రవి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు గురువారం నాడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈదునూరి రవి మాట్లాడుతూ కృష్ణానగర్ ఎస్బిఐ బ్యాంక్ నుండి నర్రశాలపల్లికి వెళ్ళే ప్రధాన రోడ్ పూర్తిగా చెడిపోయిందని తెలిపారు. ఈ రోడ్డు ఎన్టిపిసి భూనిర్వాసిత గ్రామమైన నర్రాశాలపల్లి, జంగాలపల్లి, రామయ్యపల్లి,మల్యాపూర్ మొదలైన నాలుగు గ్రామాలకు ప్రదాన దారి కావడంతో నిత్యం ప్రజలు ప్రయాణిస్తుంటారని అన్నారు. దాంతోపాటు ఎన్టీపిసిలో పనిచేసే కార్మికులు ఈ దారి గుండా వెళ్తారని, రాత్రి సమయాలలో వెళ్ళే వారికి గుంతలో పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రాత్రి సమయాలలో ఈ యొక్క రోడ్డుపై వెళ్లాలంటే కార్మికులు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఎన్టిపిసి సిఎస్ఆర్ సిడి నిధులతో ఎస్బిఐ కృష్ణానగర్ బ్యాంక్ నుండి నర్రశాలపల్లి, సింధూర కాలేజీ వరకు రోడ్‌నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరబోయిన శంకర్ చిలుముల గట్టయ్య భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ గీతదాటితే నాయకులపై వేటుతప్పదు

**-ఎమ్మార్పీఎస్ నుండి సతీష్ బహిష్కరణ.**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి) ఏప్రిల్17:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ప్రవర్తించే వారిపట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జీ అంబాల నరేష్, పట్టణ అధ్యక్షుడు పెర్క సాగర్ హెచ్చరించారు. 30యేళ్ళుగా మాదిగల అభివృద్ధికోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న పద్మశ్రీ మందక్రిష్ణ మాదిగ నెలకొల్పిన ఎమ్మార్పిఎస్ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన పెద్దపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దాసరి సతీష్ ను సంస్థ నుండి తొలగించినట్లు వారు తెలిపారు. ఇకపై తమసంస్థకు సతీష్ కు ఎలాంటి సంబందంలేదని స్పష్టం చేశారు. భవిశ్యత్తులో ఎవరు క్రమశిక్షణ ఉల్లంగించినా బహిష్కరణ వేటు తప్పదన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ఏప్రిల్17( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రూ.62,55,000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ పేదవాడికి కష్టం వచ్చినా తను అండగా నిలుస్తానని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు వీణవంక 53 మంది, హుజురాబాద్ పట్టణం 35 మంది, హుజురాబాద్ రూరల్ 38 మంది, జమ్మికుంట రూరల్ 26 మంది, జమ్మికుంట పట్టణం 20 మంది, కమలాపూర్ 47 మంది కి రూ.62,55,000 పంపిణీ చేశారు.

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం రూపకల్పన

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం

-వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ %&% మ్యుటేషన్ కు భూమి పట్టం తప్పనిసరి

-30 రోజులలో భూమి మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారం

-ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు

-మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక

-భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు

-అంతర్గాం మండలంలోని బ్రాహ్మణ పల్లి రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ -17:** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం అంతర్గాం మండలంలోని బ్రాహ్మణ పల్లి రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఎవరు... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎలా అప్పీల్ కు వెళ్లాలని దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని, సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారి కలెక్టర్ కు అధికారాలను అప్పగించిందని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యుటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సెలవులే సెలవులు ఎంజాయ్

## విద్యార్థులకు గుడ్ న్యూస్ 55 రోజులకు పైగే వేసవి సెలవులు



**జగిత్యాల,ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):** సంవత్సరం పాటు పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు వేసవి సెలవులను ఎంజాయ్ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. మరో నాలుగు రోజుల తర్వాత నుంచి సమ్మర్ హాలీడేస్ స్టార్ట్ కాబోతుండడంతో ఆనందంగా ఎదురు చూస్తున్నారు. మరి, ఈ సంవత్సరం తెలుగు రాష్ట్రాల్లో సమ్మర్ హాలీడేస్ ఎప్పటి నుంచి ఎప్పటి వరకు కొనసాగనున్నాయి? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం..రోజురోజుకూ పెరుగుతోన్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఒంటిపూట బడులు కొనసాగుతున్నాయి. మార్చి 15 నుంచి తెలంగాణలో హాఫ్ డే స్కూల్స్ ప్రారంభం కాగా. ఏప్రిల్ 23తో ఇవి ముగియనున్నాయి. ఏప్రిల్ 23వ తారీఖే రాష్ట్రంలోని అన్ని స్కూల్స్కి లాస్ట్ వర్కింగ్ డే. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉండనున్నాయి. జూన్ 12 నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తిరిగి ఓపెన్ కానున్నాయి. ఈ మేరకు అధికారులు వెల్లడించారు. దీంతో స్కూల్స్కు నెలన్నరకు పైగా వేసవి సెలవులు ఉండనున్నాయి.ం-ఇదే జరిగితే సెలవులు పొడిగింపు ఇప్పటికే రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. మే నెల రాకముందే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇదే పరిస్థితి జూన్ మూడో వారం వరకు కొనసాగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో జూన్ మూడో వారం వరకు ఎండల తీవత్ర కొనసాగితే స్కూల్స్ కు సమ్మర్ హాలిడేస్ ను పొడిగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనిపై అప్పటి పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటారు.

# పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సమీక్ష సమావేశం



**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయం లో జగిత్యాల నియోజకవర్గ పంచాయతీ రాజ్,వెటర్నరీ,హెల్త్ అధికారులతో మరియు జగిత్యాల పురపాలిక సంఘ కార్యాలయం లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.సమీక్షలో చర్చించిన అంశాలు తెలంగాణ రాష్ట్రంలో మంజూరైన పల్లెదావకాన బస్తీ దావకానాల పూర్తి అయిన, కావల్సిన పనుల పురోగతిపై చర్చించడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గానికి మంజూరైన అంగన్వాడి కేంద్రాల నిర్మాణ పనుల విషయంలో అధికారులను ఆరా తీయడం జరిగింది.జగిత్యాల నియోజకవర్గం లోని రాయికల్, జగిత్యాల, వెల్దుర్తి , తుంగూర్ ,రెచపల్లి గ్రామాల్లో పశు దవాఖానలు నూతన,అదనపు పనుల విషయం లో చర్చించడం జరిగింది.జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ లో 3 కోట్ల తో నిర్మిస్తున్నబాలసదన్ నిర్మాణ పనులను,అదనంగా ఉన్న 75లక్షల నిధులు పనుల సద్వినియోగం పై చర్చించడం జరిగింది .జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయిన సిఆర్ఆర్ నిధులు 30కోట్ల టెండర్ ప్రక్రియ,పనుల త్వరిత గతిన పూర్తి చేయడం పై చర్చించడం జరిగింది.జగిత్యాల మున్సిపల్ లో5కోట్ల నిధులు ఉండగా పనుల కేటాయింపు పై ,పట్టణంలో పారిశుధ్యం,త్రాగు నీరుడంపింగ్ యార్డు విషయం లో చర్చించడం జరిగింది.డంపింగ్ యార్డు నిర్వహణ,తడి పొడి చెత్త నిర్వహణ పై ప్రజలలో చైతన్య పరచడం,అమలు చేసే అవకాశం గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో ప్రమోద్, ఈఈ లక్ష్మణ్ రావు, జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్,కమిషనర్ స్పందన,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా గాయత్రి డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల ఫేర్ వెల్ డే సంబరాలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 17:**




పెద్దపల్లి పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో గాయత్రి డిగ్రీ అండ్ పి జి కళాశాల వీడ్కోలు మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొదట గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యతోనే కాకుండా జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే దృష్టి పెట్టకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుంది అన్నారు. డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు చేరుకొని, మన విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇటీవల శాతవాహన యూనివర్సిటీ ప్రకటించినడిగ్రీఫలితాలలోఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఉత్తేజపరిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. రవీందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీలతో నేర నియంత్రణ

**-జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్**

**కోనరావుపేట: ఏప్రిల్.17(ప్రజా జ్యోతి):**




గ్రామకమిటీల ఏర్పాటుతో నేరాల నియంత్రణ చేయడానికిఏర్పాటు చేస్తున్నామని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాసంస్థ కార్యదర్శి రాధికజైస్వాల్ అన్నారు. కోనరావుపేట మండలం కనగర్తిలో మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోగురువారం న్యాయ విజ్ఞానసదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమెమాట్లాడుతూ ప్రజలు ఎలాంటి కేసుల్లో ఇరుక్కోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఒక్కసారికేసులో ఇరుక్కుంటే ఎప్పటికీ కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు.గ్రామాల్లోబాల్యవివాహాలుజరుగకుండాచూడాల్సిన బాధ్యతప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాల్యవివాహాలతోచేసుకున్నవారికి ఆరోగ్య సమస్యలతోపాటు, చేయించినవారికి, ప్రోత్సహించిన వారికి రెండేళ్లవరకు జైలు శిక్ష, జరిమానా ఉంటుందన్నారు. గ్రామాల్లో నేరనియంత్రణ కోసం అన్ని వర్గాలప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటీలు ఇరుపక్షాలకు మధ్యవర్తిత్వంగా ఉంటాయన్నారు. జిల్లాకేంద్రంలో ఉచిత న్యాయసేవాకేంద్రం ఉందని,నిరుపేదలు సహాయాన్ని పొందవచ్చన్నారు. మహిళలు, ఎస్సీలు, దివ్యాంగులు, ఉచిత న్యాయసేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్మాట్లాడుతూ సివిల్ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకుంటే, కేసు కొట్టేయడంతో పాటుఆ కేసుల్లో కోర్టుకు కట్టిన ఫీజు కూడా వాపస్ ఇవ్వబడుతుందన్నారు. ప్రతి మూడునెలలకొకసారి నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస రావు న్యాయవాదులు విజయ్ గుర్రం ఆంజనేయులు క్రాంతి కుమార్ సింగిల్ విండో వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి కార్యదర్శి కవిత రెడ్డి మాజీ సర్పంచ్ బాపూ రెడ్డి ఉప సర్పంచ్ దేవరాజ్ రెడ్డి సంఘం అధ్యక్షుడు రాంరెడ్డి ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా ద్వారా నగరపాలక సంస్థ షాపుల కేటాయింపు

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):**



లక్కి డ్రా పద్ధతిలో శాతవాహన యూనివర్సిటీ వద్ద ఉన్న నగరపాలక సంస్థ షాపులను కేటాయించడం జరగిందని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు.కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలో గల కళాభారతి లో బుధవారం రోజు నగరపాలక సంస్థ కు చెందిన శాతవాహన యూనివర్సిటీ సమీపంలో గల షట్టర్లకు లక్కి డ్రా జరగింది. మొత్తం 26 షట్టర్లకు 261 మంది వ్యాపారులు దరఖాస్తులు చేస్కోగా... నగరపాలక సంస్థ నిబంధనల ప్రకారం కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆధ్వర్యంలో రిజర్వేషన్ వారిగా లక్కి డ్రా తీసి... షాపులను కేటాయించారు. ఎస్సీ కెటగిరి కి 4,ఎస్టీ కెటగిరి కి 2, వికలాంగుల కెటగిరి 1, నాయిబ్రాహ్మణ కేటగిరీ 1 కేటాయించగా మగిలిన వాటిని జనరల్ కెటగిరీలో డ్రా పద్దతి లో కేటాయించారు. వారం రోజుల్లో షాపులు దక్కించుకున్న వారు...నగరపాలక సంస్థ తో అగ్రిమెంట్ చేస్కోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... నగరపాలక సంస్థ కు చెందిన శాతవాహన యూనివర్సిటీ సమీపంలోని 26 షాపులకు లక్కి డ్రా నిర్వహించామని... రిజర్వేషన్ ప్రకారం మున్సిపల్ నిబంధన మేరకు మొత్తం షాపులను లబ్ధిదారులకు కేటాయించామని తెలిపారు. పారదర్శకంగా లక్కి డ్రా పద్దతిని కొనసాగించి... షాపులను కేటాయించామని తెలిపారు. గతంలో ఎక్కడైన నగరపాలక సంస్థ కు చెందిన షాపులను పొందిన వారికి అవకాశం ఇవ్వకుండా కొత్త వ్యాపారులకు కేటాయించామని తెలిపారు. ఒక్క కుటుంబంలో ఒక్కరికి మాత్రమే అవకాశం కల్పించామని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ షాపులు పొందిన వారు నడపించకుండ వేరే ఇతరులకు అద్దెకు కేటాయిస్తే అలాంటిది మా దృష్టికి వస్తే సంబంధించిన షాపు యజమాని అగ్రిమెంట్ రద్దు చేసి వేరే ఇతరులకు కేటాయిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం షాపులను ఇతరులకు అద్దెకు ఇవ్వరాదని తెలిపారు. ఈ లక్కి డ్రా లో డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, ఆర్వో భూమానందం, రెవెన్యూ సిబ్బంది భూమయ్య తదతరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నుంచి భారత్ గౌరవ ట్రైన్ యాత్ర సమ్మర్ స్పెషల్ ప్యాకేజ్

**జనరల్ మేనేజర్ టూరిజం డి.ఎస్.జి.పి కిషోర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ 17 :**

హైదరాబాద్ నుంచి భారత్ గౌరవ ట్రైన్ యాత్ర సమ్మర్ స్పెషల్ ప్యాకేజ్ అందుబాటులో ఉన్నాయని జనరల్ మేనేజర్ టూరిజం డి.ఎస్.జి.పి కిషోర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రైల్వే క్యాటరింగ్ %ం% టూరిజం కార్పొరేషన్ ద్వారా భారత గౌరవ టూర్ పేరుతో ప్రత్యేకంగా దేశంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను హైదరాబాద్ నుంచి పర్యటనకు ప్యాకేజీలు తయారు చేసిందని, వీటిలో ట్రైన్ జర్నీ బస్ జర్నీ హోటల్ భోజన ఖర్చులు, గైడ్ తో సహా సైట్ సీయింగ్ ఉంటాయని అన్నారు.భారత గౌరవ టూర్ లో భాగంగా హైదరాబాద్ నుంచి ఐదు ప్యాకేజీ లలో ప్రత్యేక ట్రైన్లు ఉన్నాయని తెలిపారు. మొదటి ప్యాకేజ్ కింద ఏప్రిల్ 23 నుంచి మే రెండు వరకు 9 రాత్రులు , 10 రోజులలో హరిద్వార్, రిషికేష్ వైష్ణవ దేవి, ఆనంద్ పూర్, నైనా దేవి, అమృత్ సర్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 18 వేల 150 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. రెండవ ప్యాకేజ్ కింద మే 8 నుంచి మే 17 వరకు 9 రాత్రులు , 10 రోజులలో వారణాసి, పూరి ,గయా, అయోధ్య, ప్రయాగ్ రాజ్ ,కోణార్క్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 16 వేల 800 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. మూడవ ప్యాకేజ్ కింద మే 22 నుంచి మే 30 వరకు 8 రాత్రులు , 9 రోజులలో అరుణాచలం, రామేశ్వరం, తంజావూర్, కన్యాకుమారి, త్రివేంద్రం , త్రిచి, మదురై పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 14 వేల 700 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. నాల్గవ ప్యాకేజ్ కింద జూన్ 4 నుంచి జూన్ 12 వరకు 8 రాత్రులు , 9 రోజులలో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, త్రయంబకేశ్వర్, భీమశంకర్, ఘృశ్నేశ్వర్, ఎల్లోరా, మోహం, నాగ్ పూర్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 14 వేల 700 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. భారత రైల్వే సంస్థ నిర్వహిస్తున్న భారత గౌరవ టూర్ లో పాల్గొనాలి అనుకుంటే %ఇఇ.ఆతీష్ఠిశితీఅం.ఛిశీ% వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో లేదా సికింద్రాబాద్ రోడ్డు లోని ఐ.ఆర్.సి.టి.సి, మూడవ ఫ్లోర్, ఆక్స్ఫర్డ్ ప్లాజా, సికింద్రాబాద్ నందు బుక్ చేసుకోవాలని, ఇతర వివరాలకు 04027702407, 9701360701, 9281495845, 9281495843, 9281030750, 9281030740 ఫోన్ నెంబర్లను అంత సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రజల బ్రతుకులు మార్చే %దీ=ూ% రజతోత్సవ సభచలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరించిన చల్మెడ




**కోనరావుపేట:ఏప్రిల్. (ప్రజా జ్యోతి):**ఈ నెల 27న తలపెట్టిన ఛలో వరంగల్ ఎల్కతుర్తి సభను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించి బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాల కావస్తున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ అధ్యక్షతన వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద జరుగుతున్నందున బహిరంగ సభకు నియోజవర్గం నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు, ప్రతి ఒక్కరు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి క్రాంతికుమార్, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, మ్యాకల ఎల్లయ్య, మల్యాల దేవయ్య, , మాజీ కౌన్సిలర్లు విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, సిరిగిరి చందు, నాయకులు రామతీర్థపు రాజు, నీలం శేఖర్, కొండ కనకయ్య, శ్రీకాంత్ గౌడ్, మ్యాకల రవి, మంతెన సంతోష్, ఈర్లపల్లి రాజు, గోపు పరశురాములు, కృపాల్, ఇస్మాయిల్, కమలాకర్ రెడ్డి, పోతు అనిల్, పర్వేజ్, పట్టణ వార్డు ఇన్చార్జి లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# ఏకాగ్రత ఉంటే విద్యారంగంలో రాణిస్తారు

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

చొప్పదండి, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి): విద్యార్థులు ఏకాగ్రత ఉంటేనే విద్యా రంగంలో రాణిస్తారని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు. చొప్పదండి పట్టణంలోని ఆకాష్ పబ్లిక్ స్కూల్లో కరస్పాండెంట్ ప్రిన్సిపల్ ఒడ్నాలస్వప్న అధ్యక్షతన నిర్వహించిన పాఠశాల ద్వితీయ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్షేత్రస్థాయిలోనే ఏకాగ్రతతో విద్యాభ్యాసం కొనసాగిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. ప్రాథమిక దశ విద్యార్థికి కీలకమైనదని ఒక ఇంటి నిర్మాణానికి పునాది ఎలాంటిదో ఈ ప్రాథమిక దశ కూడా విద్యార్థి జీవితానికి అలాంటిదని అన్నారు. విద్యార్థులు విద్య తో పాటు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు.సామాజిక సేవ దృక్పథాన్ని కూడా అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు సాంప్రదాయపద్ధంగా సంస్కృతికి నిలువుటద్దంగా నిలిచాయి.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎలిగేటి సంజీవ్, పొన్నాల మహేందర్, ఒడ్నాల నవీన్ కుమార్ ,పాఠశాల సిబ్బంది ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్జీ-3 లో గుర్తింపు సంఘం ప్రతినిధులతో నిర్మాణాత్మక సమావేశం

రామగిరి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) :రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గురువారం జీఎం కార్యాలయంలో సింగరేణి వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల ప్రాజెక్ట్ జి.యం. కొలిపాక నాగేశ్వరరావు, సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి ఇతర సంఘం సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో ఓసిపి-2 ఇ.పి. ఆపరేటర్లకు విశ్రాంతి గది నిర్మాణం, ఓసిపి-2లో మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకు ఏర్పాట్లు, ఓసిపి-1, ఓసిపి-2 ఉపరితల గనుల్లో యంత్రాల ఏ.సి.లు మరమ్మత్తు, ఎస్.ఎం.ఎస్. ప్లాంట్ నుండి లారీ చెక్‌పోస్ట్ వరకు రోడ్డును విస్తరించడం, ఓసిపి-1లో ఫేస్-2 కార్యాలయాన్ని వినియోగంలోకి తీసుకురావడం, అడ్రియాల లాంగ్‌వాల్ గనిలో అండర్‌గ్రౌండ్ అన్‌ఫిట్ ఉద్యోగులను ఉపరితల విభాగానికి బదిలీ చేయడం, గనుల్లో చలువ పందిళ్ల ఏర్పాటు, 3(ఎ) సీమ్‌కు వెళ్తున్న లైట్ వెహికిల్ రోడ్డును నిర్మించడం, సెక్యూరిటీ గార్డుల పోస్టులకు షెల్టర్ ఏర్పాటు, బెల్ట్ సైడ్ ప్రాంతాల్లో లైటింగ్, సెంటినరీ కాలనీ ఉద్యోగుల గృహాలకు ప్రతి రోజు నీటి సరఫరా, రాంనగర్ వైపు రుద్రమదేవి క్రీడా ప్రాంగణం పక్కన డ్రైనేజీ కాలువ నిర్మాణం వంటి అనేక అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా జి.యంలు మాట్లాడుతూ, సమస్యలపై సమగ్ర సమాచారం సేకరించి, పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే, కార్పొరేట్ స్థాయిలో ఉన్న అంశాలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రాంచందర్, డి.తిరుపతి రావు, ఎన్.విజయ్ రాఘవ, ఎస్టోటు జిఎం ఇంచార్జ్ బి.వి.సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్.వి.ఫాంటింగ్,విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, కాశీ.విశ్వేశ్వరరావు, బి. సుదర్శనం, బి. రాజేంద్రకుమార్, కె.వి.రామారావు, ఉదయభాస్కర్, మతీన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




# పంప్ ఆపరేటర్ బాణాల, రాజేష్ ఆత్మహత్యాయత్నానికి, కార్యదర్శి అంకం రవి, బాధ్యుడు

- -గ్రామ కార్యదర్శి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి
- -గ్రామ కార్యదర్శి అంకం రవిని సస్పెండ్ చేయాలి, - కుల వివక్ష కుట్ర పూరితంగానే బాణాల రాజేష్ పై పని ఒత్తిడి
- -డ్యూటీలో ఉన్న వ్యక్తికే విధులకు రావడం లేదంటూ నోటీస్ ఇచ్చిన గ్రామ కార్యదర్శి
- -రామగుండం సిపి, ఏసిపి, సిఐ కి ఫిర్యాదు చేస్తాం,
- -నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, స్టేట్ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకువెళ్తాం
- -ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ 17: అంతర్గామ్ టి టి ఎస్, గ్రామ కార్యదర్శి అంకం రవి కుల వివక్ష కుట్రపూరితంగా వ్యవహరిస్తూ చెయ్యని తప్పుకు డ్యూటీలో ఉన్న ఎస్సీ దక్కలి,కులానికి చెందిన బాణాల రాజేష్ కు నోటీస్ ఇవ్వడం మూలంగానే మనస్థాపానికి గురై ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జిల్లా కో కన్వీనర్ ఇండి బిల్లి రవీంద్ర కుమార్ ఆరోపించారు, గురువారం అంతర్గాం మండలం టి టి ఎస్ గ్రామ కార్యదర్శి వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ బాణాల రాజేష్,ను వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి పరామర్శించారు, అనంతరం విలేకరులతో మాట్లాడారు, గత పది సంవత్సరాలుగా క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న బాణాల రాజేష్,ను,ఏ అధికారి కూడా ఇబ్బందులకు గురి చేయలేదని అంకం రవి కార్యదర్శిగా నియమితులైన దగ్గర నుండి పంప్ ఆపరేటర్ బాణాల రాజేష్ ను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ వ్యక్తిగత పనులను కూడా చేయించుకుంటున్నారని అన్నారు ప్రభుత్వ పనుల వల్ల కార్యదర్శి, వ్యక్తిగత పనులు ఒకటి రెండుసార్లు చెయ్యకపోవడం మూలంగానే కక్ష కట్టి కుల వివక్షలతో కులం పేరుతో గత ఆరు నెలలుగా దూషిస్తున్నాడని ఆరోపించారు, సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తహసిల్దార్ తో మాట్లాడి పంపు ఆపరేటర్ బాణాల రాజేష్ ను ఆలయం వద్ద పనులకు,కూడా వినియోగించుకున్నారని అన్నారు, ఆలయం వద్ద పనులు చేశాడన్న అక్కతో గ్రామ కార్యదర్శి అంకం రవి, బాణాల రాజేష్ కు ఏప్రిల్ ఏడో తేదీన పనులకు వస్తలేవు అంటూ నోటీసు ఇచ్చారని, ఒకవైపు విధులు నిర్వహించే వ్యక్తికే నోటీస్ ఇవ్వడంతో మనస్థాపానికి గురైన బాణాల రాజేష్ తల వెంట్రుకలకు వేసుకునే మందు తాగి ఆత్మహత్యాయత్నం ప్రయత్నించారని అన్నారు, అపస్మారక స్థితిలో ఉన్న రాజేష్ ను గోదావరిఖని ఆసుపత్రికి అక్కడ నుండి వరంగల్ ఆసుపత్రికి తరలించారని వెల్లడించారు, రాజేష్ ప్రస్తుతం కోరుకున్నప్పటికీ ప్రమాదకర పరిస్థితిలోనే ఉన్నాడని చావు బతుకుల మధ్య ఉన్న రాజేష్ ను కనీసం గ్రామ కార్యదర్శి అంకం రవి. ఏమి జరిగిందో ఇప్పటివరకు కూడా తెలుసుకోకపోవడం ఆయన వివక్ష కుట్రపూరిత వ్యవహారానికి నిదర్శనం అన్నారు, గ్రామ కార్యదర్శి అంకం రవి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అందుకు ఏసిపి సీఐతో పాటు సీపీ ని కలుస్తామన్నారు, అంతేకాకుండా నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ దృష్టి కూడా తీసుకువెళ్తామన్నారు, గ్రామ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని రిమాండ్ చేశారు, ఈ విలేకరులసమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 6 గ్యారంటీలను పాతరేసింది...420 హామీలను అటకెక్కించింది

## -కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన ఆఫ్టర్ ప్లాప్-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల ను మరిచిపోయిందని, నూరు రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న మాటలను, 420 హామీలను అటకెక్కించిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. బిజెపి మండలాధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి ఆధ్వర్యంలో గురువారం రోజున తిమ్మాపూర్ మండలం మక్త పల్లి లో సంఘటన సంరచన అభియాన్ (సంస్థాగత నిర్మాణం) ప్రోగ్రాం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూమండలంలో పార్టీ ని మరింత బలోపేతం చేయాలనీ, ఆ దిశగా పోలింగ్ బూత్ మొదలుకొని మండల కమిటీ వరకు పూర్తిస్థాయిలో పార్టీ నిర్మాణం జరగాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలెప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ గాలికి వదిలేసి , నిత్యం పనికిమాలిన రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు . పింఛన్లు పెంచుతామని మహిళలు , వృద్ధులను, వికలాంగులను మోసం చేసిందన్నారు. కళ్యాణ లక్ష్మి కింద అందిస్తామన్న తులం బంగారం విషయాన్ని మరిచిపోయిందన్నారు. నిరుద్యోగ భృతి ఊసేత్తడం లేదని కాంగ్రెస్ సర్కార్ చెప్పేదొకటి చేసేది ఒకటని, అధికారంలోకి రావడానికి కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి, నేడు ఆ విషయాలను మరిచిపోయిందన్నారు. కాంగ్రెస్ ను ఎవరు విశ్వసించడం లేదని , రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలు నీటి మూటలాంటివని, అబద్దాలు, మోసపూరిత మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా కామెంట్ చేశారు.బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్ , బూట్ల శ్రీనివాస్ , మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండలాధ్యక్షులు గడ్డం అరుణ్, మండల నాయకులు కార్యకర్తలు, పోలింగ్ బూత్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణ 8వ వార్డు భవానినగర్ లో 14లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్ ,గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ మల్లవ్వ తిరుమలయ్య,వార్డు నాయకులు ఎల్ జీ రమేష్,గోపి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో బస్తీ దావఖాన ప్రారంభం

**టీబీ అవగాహన పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):జగిత్యాల పట్టణ 10వవార్డు లింగంపేటలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కార్యక్రమంలో భాగంగా 13 లక్షలతో నిర్మించిన బస్తి దవాఖాన ప్రారంభించి,వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యం లో టీబీ అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల



శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.అనంతరంజగిత్యాల పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికల) 10 లక్షలతో నిర్మించిన మరుగు దొడ్ల ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమం లో డిఎంహెచ్ఓ ప్రమోద్, కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, అడువాలా జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భారతి రాజయ్య,చుక్క నవీన్, మాజీ ఎంపిటిసి తురగ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్,చిరంజీవి ప్రవీణ్, కిషోర్ రెడ్డి, నరేష్, డిఈ మిలింద్,ఏఈ విజయ్ ,అనిల్పట్టణనాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ను రద్దు చేయాలి

**పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

జగిత్యాల,ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి



ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి కోరారు మల్యాల మండలం రాజారాం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండపలకల నర్సింగ రావు పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిలుగా హాజరై వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని వారి కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింగ రావు 41 సంవత్సరాలు సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకుబంగారు బాటలు వేశారని ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తన వంతు కృషి చేశారని వారు అన్నారు నర్సింగ్ రావు ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయ సింహ రావు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజ గోవింద్ రెడ్డి పిఆర్టియు టిఎస్ బాధ్యులు ఏవియన్ రాజు మల్లారెడ్డి వేణుగోపాలరావు జమీల్ మహేష్ భూపతి రావు విష్ణువర్ధన్ రెడ్డి కిషోర్ ప్రశాంత్ రెడ్డి రాజేందర్ రావు విజయ్ వెంకటరమణ దుబ్బయ్య సత్యనారాయణరావు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ కరపత్రాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**జగిత్యాల,ఏప్రిల్17,(ప్రజాజ్యోతి):**
తెలంగాణ గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం జగిత్యాల వారి ఆధ్వర్యంలో జరిగే గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ కరపత్రాన్ని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్ ,23 వార్డు కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్,గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరు ముళ్ళ పవన్,పల్లికొండ ప్రవీణ్ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల తిరుపతి,గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బట్టు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలను పెంచాలి

**-జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**



**ధర్మపురి(ఏప్రిల్ 17)ప్రజా జ్యోతి :**
గురువారం జగిత్యాల జిల్లా ధర్మపురి ఏరియా హాస్పిటల్ ను మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు ధర్మపురిలోని గైనకాలజిస్టు,మత్తు వైద్య నిపుణులు,డాక్టర్లు,సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.చుట్టుపక్కల ఉన్న వెల్గటూర్,బుగ్గారం మండల పరిసర ప్రాంతాల నుంచి గర్భవతులను ఎక్కువగా సాధారణ కానుపులకు తరలించవలెననీ ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం లకు నిర్దేశిత లక్ష్యాన్ని విధించారు.గర్భవతిగా నమోదు చేసినప్పటి నుంచే వారిని మోటివేట్ చేయవలెనని సూచించారు.పౌష్టికాహారం తీసుకుంటూ యోగా లాంటి ఎక్సర్సైజులు చేస్తే సాధారణ కానుపులు సులభమేనని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ రవి,డి సి హెచ్ డాక్టర్ రామకృష్ణ,హెచ్ ఈ వో రాజేశం,సూపర్వైజర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**కొడిమ్యాల,ఏప్రిల్ 17,(ప్రజాజ్యోతి):**
ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.గురువారంమండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం మరియు ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ ఎటువంటి కటింగ్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు.కేసిఆర్ అధికారంలో ఉన్నపుడు వరి వేస్తే ఉరి అన్నారు.కాని ప్రజా ప్రభుత్వంలో సన్న వడ్లకు క్వింటాల్ కి 500 బోనస్ ఇస్తూ రైతులకు ప్రోత్సాహం ఇస్తోందన్నారు.గతంలో నియోజకవర్గంలోని రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ఒక్క గుంట కూడా ఎండకుండా సాగునీరు



అందించమన్నారు.కార్యక్రమంలో ప్యాక్స్ ఛైర్మన్ మేనేని రాజనర్సింగరావు,ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,ఎంపీడీఓ స్వరూప,నాయకులు నారాయణ, ప్రభాకర్ రెడ్డి,గాజుల శంకర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం**



**జమ్మికుంట, ఏప్రిల్17( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పాత వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం గురువారం ప్రారంభించారు... ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం మాట్లాడుతూ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 15 నెలల పాలనలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. సన్న వడ్లు ఒక క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఎరువులు విత్తనాలు ఇచ్చిందన్నారు.. మార్కెట్ కు వడ్లను తీసుకువచ్చే రైతు సోదరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎండ కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వారికోసం బార్దన్ సంచులు టెంట్లు తాటిపత్రిలు మంచినీటి వసతి మజ్జిగ ప్యాకెట్లు మరుగుదొడ్ల ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.. మార్కెట్ కు తీసుకువచ్చే వడ్లు 41 కిలో కన్నా ఎక్కువ తీసుకుంటే రైతులచ్చి తమ ఫిర్యాదు చేస్తే సహకార సంఘాల సెంటర్స్, ఐకెపి సెంటర్స్ వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. రైతు సోదరులు మార్కెట్ తీసుకువచ్చే సరుకును మంచిగా ఆరబెట్టి తీసుకువచ్చి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని రైతులు దళారులను నమ్మి ప్రైవేటుకు వ్యాపారస్తులకు నమ్మి మోసపోవద్దన్నారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్, జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ మల్లేశం, గ్రేట్ టు సెక్రెటరీ రాజు, జమ్మికుంట మండల రెవిన్యూ ఆర్ ఐ గడ్డం శంకర్, జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం సీఈవో రవీందర్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, జమ్మికుంట మండల అర్ధిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు మామిడి తిరుపతిరెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎగ్గెటి సదానందం, మహమ్మద్ రషీద్ పాషా, కందాల తిరుపతి, దిడ్డి శ్యాం కుమార్, నల్లగొని సతీష్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, మాదాసి సునీల్, ఎన్ రాజేశ్వర్ రావు, శ్రీనివాస్ ఎం సురేష్ గడ్డం దీక్షిత్ ఎం శ్రీనివాస్ రెడ్డి కనపర్తి లింగారావు, అంబాల రాజు, బండారి ప్రశాంత్ మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్
- నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలి
- ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి
-రైస్ మిల్లర్లు పూర్తి స్థాయిలో బ్యాంకు గ్యారంటీలను సమర్పించాలి
- ఏప్రిల్ 20 లోపు నూతన రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలి
- యాసంగి పంట ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కమీషనర్ చౌహాన్






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ 17:**
యాసంగి పంట కొనుగోలు నిమిత్తం జిల్లాల్లో ప్రతిపాదించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్ యాసంగి పంట ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్ మాట్లాడుతూ, యాసంగి పంట కొనుగోలు కోసం ప్రతిపాదించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో జిల్లాలో వెంటనే ప్రారంభించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎండల దృష్ట్యా టెంట్, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ప్యాడీ క్లీనర్, తేమ యంత్రాలు, టార్ఫాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు, అవసరమైన మీరు గన్ని బ్యాగులు అందుబాటులో ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం టోకెన్ కేటాయించాలని, వాటి నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారి సర్టిఫై చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ఓపిఎంఎస్ పోర్టల్ నందు నమోదు చేయాలని అన్నారు. రైస్ మిల్లులకు ధాన్యాన్ని వెంటనే తరలించాలని, రవాణా కు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, రైస్ మిల్లులో వద్ద ట్రక్ సీట్ సైతం త్వరగా జనరేట్ చేయాలని అన్నారు. ధాన్యం కేటాయించే రైస్ మిల్లుల వద్ద నుంచి తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ లను స్వీకరించాలని అన్నారు. జిల్లాలోని రైస్ మిల్లులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం నుంచి మిల్లింగ్ కు కనీసం 50% దాన్యం స్వీకరించే చర్యలు చేపట్టాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వ సామర్థ్యం లేని పక్షంలో గోదాములకు తరలించాలని అన్నారు అన్నారు.ప్రభుత్వ ఉత్తర్వులు 27 ప్రకారం రైస్ మిల్లర్లు సిఎంఆర్ రైతు మిల్లింగ్ ఒప్పంద పత్రాలు చేసుకోవాలని అన్నారు. రైస్ మిల్లలతో సమావేశం నిర్వహించి సీ.ఎం.ఆర్ పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత రైస్ మిల్లులకు పక్కాగా ట్యాగ్ చేయాలని అన్నారు. అకాల వర్షాల కురిసే నేపథ్యంలో కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ధాన్యానికి టార్ఫాలిన్ కవర్లు వెంటనే పంపిణీ చేయాలని, హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి పంట కోతల సమయంలో 8 నుంచి 20 ఆర్.పి.ఎం మైంటైన్ చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ ధాన్యం కొనుగోలు సమయంలో కోతలు విధించడానికి వీలులేదని అన్నారు. భారత ఆహార సంస్థకు బాయిల్డ్ రైస్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వార్తా పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, కొనుగోలు కేంద్రాల్లో వచ్చే చిన్న చిన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం నుంచి వరి తీసుకోకుండా ప్రైవేట్ వారివి తీసుకున్నట్లయితే మిల్లుల పై కేసులు నమోదు చేయాలని అదనపు కలెక్టర్లకు తెలిపారు. నిబంధనలు పాటించని రైస్ మిల్లర్లకు అదనపు మిల్లింగ్ బిల్లులు విడుదల చేయవద్దని పేర్కొన్నారు.ఏప్రిల్ 20 లోపు రేషన్ కార్డు దరఖాస్తుల ధ్రువీకరణ పూర్తి చేయాలని, నూతన రేషన్ కార్డు దరఖాస్తులు, ప్రస్తుత రేషన్ కార్డు నూతన సభ్యుల నమోదు దరఖాస్తుల విచారణ క్షేత్ర స్థాయిలో పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 329 కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటి వరకు 255 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 22 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ , సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

# సన్నవడ్లకు బోనస్ - రైతుల్లో హర్షం

- ముత్తారం పాక్స్ నేతృత్వంలో ఆదివారం పేట, బుధవారపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**రామగిరి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) :**
రామగిరి మండలం ఆదివారం పేట, బుధవారం పేట (రామయ్యపల్లి) గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, వైస్ చైర్మన్ ఎలువక కొమరయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న, తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "రైతును రాజుగా చూడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోంది. సన్నవడ్లకు బోనస్, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల ద్వారా రైతుల్లో నూతన ఆశ జాగృతమవుతోంది," అని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎటువంటి ఆటంకం లేకుండా సాగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు వారు వెల్లడించారు. గత ప్రభుత్వంలో క్వింటాల్కు 4 కిలోల కోత విధించగా, ప్రస్తుత ప్రభుత్వం గింజ కటింగ్ లేకుండా పూర్తి మొత్తాన్ని చెల్లిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బుద్దార్థి బుచ్చయ్య, దేవునూరి రజిత శ్రీనివాస్, కన్నూరీ శ్రీనివాస్, నాయకులు మొగిలి నరేష్, బావు రాయమల్లు, అట్టే తిరుపతిరెడ్డి, ఆరెల్లి సాయిలు, కత్తెరసాల, దేవునూరి రాజేష్, శంకేసి మల్లయ్య, కన్నూరి శ్రావణ్, కన్నూరి సంతోష్ ఇతర గ్రామస్తులు, రైతులు, హమాలీలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లేడీ అఘోరి, వర్షిణిలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**



**జ్యోతి నగర్,,( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 17:** ఆంధ్రప్రదేశ్లోని మంగళగిరికి చెందిన వర్షిణి అనే బి టెక్ చదివే అమ్మాయికి మాయమాటలు చెప్పి మైకంలో దింపి పెళ్లి చేసుకున్న లేడీ అఘోరినీ, అమ్మాయి వర్షిణిలను అదుపులోకి తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక పేరుతో, సనాతన ధర్మమని, బేటి బచావో అని చెప్పి ఆడపిల్లల జీవితాలతో ఆటాడుకుంటున్న లేడీ అఘోరిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. మేజర్ అని చెప్పి తీవ్రవాది లాంటి అఘోరితో పెళ్లి చేసుకోవడంపై ప్రభుత్వాలు తీవ్రంగా స్పందించాలని అన్నారు. వర్షిణి తల్లిదండ్రుల బాధను అర్థం చేసుకుని. తెలుగు రాష్ట్రాలకు చెందిన మహిళ మంత్రులు, మహిళా ప్రజాప్రతినిధులు వర్షిణి కుటుంబానికి అండగా నిలవాలన్నారు. ప్రజా సంఘాల నాయకులు కూడా ఇలాంటి చర్యలను ఖండించాలని కోరారు.

# రైతులకు ప్రత్యేక డిజిటల్ గుర్తింపు

- వ్యవసాయ అధికారులకు జరిగిన ఫార్మర్ రిజిస్ట్రీ శిక్షణా




**రామగిరి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) :**
రైతులకు ప్రత్యేక డిజిటల్ గుర్తింపు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన "ఫార్మర్ రిజిస్ట్రీ" (రైతు గుర్తింపు కార్డు) కార్యక్రమాన్ని మంథని డివిజన్లో వేగవంతం చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం మండలంలోని రత్నాపూర్ గ్రామ రైతు వేదికలో వ్యవసాయ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపెల్లి టెక్నికల్ సహాయ వ్యవసాయ సంచాలకుడు కాంతారావు నేతృత్వం వహించగా, మంథని డివిజన్కు చెందిన వివిధ మండల వ్యవసాయ మరియు విస్తరణ అధికారులు పాల్గొన్నారు. మంథని సహాయ వ్యవసాయ సంచాలకురాలు అంజని, పెద్దపెల్లి వ్యవసాయ అధికారి (టెక్నికల్) జ్యోతిర్మాయి మాట్లాడుతూ %-% ప్రతి రైతుకూ 11 అంకెలతో కూడిన ప్రత్యేక యూనిక్ ఫార్మర్ ఐడిని కేంద్రం ప్రవేశపెడుతోందని చెప్పారు. ఈ రిజిస్ట్రీ ద్వారా వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వారు తెలిపారు. రెవెన్యూ శాఖ ఆధారంగా భూమి వివరాలు సేకరించి, వాటిని రైతుల ఆధార్తో అనుసంధానించి ఈ ఐడి జారీ చేస్తారు. అయితే ఈ ఐడి చట్టపరమైన భూమి యాజమాన్య హక్కును కల్పించదని, కేవలం గుర్తింపుగా మాత్రమే ఉపయోగపడుతుందని వివరించారు. ఈ డిజిటల్ ఐడి ద్వారా పీఎం కిసాన్ వంటి కేంద్ర పథకాల అమలు మరింత సమర్థవంతం కానుందని పేర్కొన్నారు. అయితే ఇది రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, రుణమాఫీ వంటి వాటికి సంబంధం లేదని స్పష్టం చేశారు. రైతులు తమ మండల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి ఈ రిజిస్ట్రీ కోసం దరఖాస్తు చేయాలని సూచించారు. శిక్షణలో రామగిరి మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, కమాన్పూర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ముత్తారం మండల అధికారి అనూష, మంథని అధికారి నవ్యతో పాటు మొత్తం 14 మంది వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# నేడు స్వర్గీయ శ్రీపాదరావు స్మారక బస్ స్టాండ్ కు భూమి పూజ

రామగిరి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) : మండలంలోని బేగంపేట ప్రధాన చౌరస్తాలో మాజీ శాసనసభాపతి శ్రీపాదరావు స్మారక బస్ స్టాండ్ కు శుక్రవారం భూమిపూజ చేయనున్నట్లు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ ఒక ప్రకటనలో తెలిపారు. గత సర్పంచ్ కూల్చివేసిన స్థలంలోనే సకల సౌకర్యాలతో శ్రీపాదరావు స్మారక ప్రయాణ ప్రాంగణాన్ని పునర్నిర్మిస్తున్నట్లు దాసరి శివ పేర్కొన్నారు. కొన్ని రోజుల క్రితం నూతన బస్ స్టాండ్ స్థలంలో మంత్రి శ్రీధర్ బాబు చేతిపంపు బోరును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# సిరిసేడు పాఠశాలకు ప్రింటర్ వితరణ చేసిన పూర్వ విద్యార్థులు

ఇల్లందకుంట,ఏప్రిల్17( ప్రజాజ్యోతి): ఇల్లందకుంట మండలం సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వపు విద్యార్థులు కలర్ ప్రింటర్ వితరణ చేశారు. పాఠశాలలో పదవ తరగతి చదివిన 2003%-%2004 బ్యాచ్ విద్యార్థులు విద్య అభ్యసించిన పాఠశాల కోసం ప్రింటర్ బహుకరణ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కోసం తమవంతుగా ఆర్థిక సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి జగదీశ్వర్,ఉపాధ్యాయులు, గణపతి రాజ్, రాము, సంతోష్, నహీం, తిరుపతి, నరేష్,నాగరాజు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# అందిన ఇందిరమ్మ ఇల్లు సాయం

**- మొదటి విడత రూ.లక్ష అందుకున్న దాసరి కుమార్**




రామగిరి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద రత్నాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారుడు దాసరి కుమార్ కీ మొదటి విడతగా రూ.1,00,000 ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. దాసరి కుమార్ మాట్లాడుతూ, "ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నాకు మంజూరైన సాయం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని చెప్పారు. ఈ శుభసందర్భంగా రత్నాపూర్ గ్రామ పంచాయతీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొని స్వీట్లు పంచుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండు అంజన్న, మాజీ వార్డు మెంబర్ కొడరి సాది, సీనియర్ నేతలు కొప్పుల జగన్ రావు (శ్రీపాద రావు), కొప్పుల రాంచంద్రరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కేక్కర్ల స్వరూప, యూత్ కాంగ్రెస్ నాయకులు భోగే ప్రకాష్, భోగే నరేందర్, రాంనగర్ చక్రి, ఉడుత రాజు, గ్రామ కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# పకడ్బందీగా ఎల్.ఆర్.ఎస్ అమలు

**- రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్**

**-ఏప్రిల్ 30 వరకు ఎల్.ఆర్.ఎస్ చెల్లిస్తే 25 శాతం రాయితీ అమలు**

**-ఎల్.ఆర్.ఎస్ ఫీజు వసూలు పై అధికారులు దృష్టి సారించాలి**

**-ఎల్.ఆర్.ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 17: జిల్లాలో పకడ్బందీగా ఎల్.ఆర్.ఎస్ అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఎల్.ఆర్.ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 30 వరకు ఎల్.ఆర్.ఎస్ రుసుం చెల్లిస్తే 25% రాయితీ లభిస్తుందని, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను జిల్లాలో వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. లేఔట్ లకు సంబంధించి భూ క్రమబద్దీకరణ మంజూరు పత్రాలు సైతం ఫీజు చెల్లిస్తే జారీ చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ ఫీజు వసూలు పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఫీజు చెల్లించిన దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ సత్వరమే జారీ చేయాలని అన్నారు. పట్టణాలు నగరాల్లో చెల్లింపులు ఏప్రిల్ 30 లోపు కడితే వచ్చే 25% రాయితీ పైఎల్.ఆర్.ఎస్ ప్రజలకు వివరించేలా ప్రచారం కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ నియజ్ , పెద్దపల్లి మున్సిపాలిటీ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ 100 శాతం పూర్తి చేయాలి

**- రెండో దశ ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలి - సమీక్షలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి): జిల్లాలోని 15 మండలాల్లో పైలట్ గా ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియ100 శాతం పూర్తి చేయాలని, రెండో దఫా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన 15 గ్రామాలలో 2027 మందికి ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. 730 ఇండ్లకు మార్కింగ్ పూర్తయిందని తెలిపారు. 114 ఇండ్లు బేస్మెంట్ లెవెల్ కు చేరాయని అన్నారు. మంజూరైన మొత్తం ఇండ్లకు మార్కింగ్ చేసి బేస్మెంట్ లెవల్ వరకు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులతో చర్చించి పనులు పూర్తిచేసేలా చూడాలని పేర్కొన్నారు. రెండవ దఫా ఇండ్లను గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ జాబితా తయారు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, జడ్పీ సీఈఓ శ్రీనివాస్, డిఆర్డిఓ పవన్ కుమార్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



# ఇటుక బట్టి కార్మికుల పిల్లలకు వస్తువుల పంపిణీ

చొప్పదండి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ పమేల సత్పతి ఆదేశాల మేరకు ఇటుక బట్టీల కార్మికుల పిల్లలకు సార్వజనిక విద్యను అందించడానికి ఆంగ్ల మాధ్యమం లో తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఇటుకబట్టి యజమాన్యాల సౌజన్యంతో ప్రతి విద్యార్థికి స్పోర్ట్స్ ట్రాక్ షూట్, రెండు టీ షర్టులు, టూత్ పేస్టు, టూత్ బ్రష్, కొబ్బరినూనె, నోట్ బుక్స్, సబ్బులు దువ్వెనలు, డ్రాయింగ్ బుక్స్, కేయాన్స్, స్కెచ్ పెన్లను విద్యార్థులకు అందజేశారు. వీరికి తరగతులు ఎండాకాలం సెలవుల్లో కూడా నిర్వహించబడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుమ్లాపూర్ ఉన్నతపాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేశం, సి ఆర్ పి లు వీరేశం, అశోక్ లు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన వొడితల ప్రణవ్

ఇల్లందకుంట,ఏప్రిల్17 (ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బుర్ర రమేష్ మాతృమూర్తి బుర్ర లక్ష్మి ఇటీవల అకాల మృతి చెందగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. బుర్ర లక్ష్మి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని, బుర్ర లక్ష్మి ఏ లోకానున్న వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..



# రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యం

**కాంగ్రెస్ అంటే జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి అంటే కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న :- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి)**
ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్నీ పరిరక్షించాలి.అల్లిపూర్ లో ఘనంగా జై బాపు.. జై భీమ్.. జై సంవిదాన్.. అంబేద్కర్ విగ్రహంతో పాటు, సుభాష్ చంద్ర బోస్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు..కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని,.రాజ్యాంగ ప్రతులతో రాజ్యంగ పరిరక్షణ పాదయాత్ర.కార్యకర్తల్లో ఉరకలెత్తిన ఉత్సాహం.ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డీ.రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్.జగిత్యాల నియోజక వర్గంలోని రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో అఖిల భారత కాంగ్రెస్ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అల్లిపూర్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి కి, జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ జగిత్యాల జిల్లా పరిశీలకులు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అల్లీపూర్ అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డితో పాటు జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ జగిత్యాల జిల్లా పరిశీలకులు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, మండల ఇంచార్జి పై లెందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.భారత రాజ్యాంగ నిర్మాణ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ ప్రతులను ప్రదర్శించారు. రక్షిద్దాం..రక్షిద్దాం..రాజ్యాంగాన్ని రక్షిద్దాం.అంబేద్కర్ ఆలోచన విధానం అమలు చేద్దాం.రాహుల్ గాంధీ నాయకత్వం వర్తిల్లాలి.జీవన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు.వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దారిపొడవున కదిలారు. కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని, జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నినాదాల చేస్తూ డీజే పాటల మధ్య అంబేద్కర్ చౌరస్తా నుండి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు.వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, అంబేద్కర్ చిత్ర పటాలు, రాజ్యాంగ ప్రతులు పట్టుకొని అల్లిపూర్ గ్రామంలో భారీ పాదయాత్ర చేశారు.జీవన్ రెడ్డి అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని రాజ్యాంగ పరిరక్షణ చేపట్టాలంటూ నినాదాలు చేస్తూ పాదయాత్ర చేపట్టారు. తాటి పర్తి జీవన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అల్లిపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో పూజలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్యానికి పునాది వేశారు. కుల మతాలకు అతీతంగా పోరాటం చేయడం తో అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గాంధీజీ, అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని జీవన్ రెడ్డి అన్నారు. బీజేపీ కులం, మతం పేరిట ప్రజల భావోద్వేగాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకుంటున్నారు.బీజేపీ చాప కింద నీరులా రాజ్యాంగాన్ని నీరుగార్చుతున్నారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబం మాత్రమే.ప్రతి ఒక్కరు దేశం పై అవగాహన పెంపొందించుకోవాలి.అహింస యుతంగా దేశ స్వాతంత్ర్యం సాధించిన గాంధీజీ స్ఫూర్తిదాయకం.ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని రక్షించేందుకు కృషిచేయాలి.అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందిన వ్యక్తి కాదు.అన్ని వర్గాల ప్రజల ఆరాధ్య దైవం.అంబేద్కర్ రాజ్యంగంలో పొందుపర్చిన నిబంధనలతోనే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పొందుతున్న హక్కులు, రిజర్వేషన్లు పొందుతున్నారు. అంబేద్కర్ జీవన విధానం అవగాహన పెంపొందించుకోవాలి. భారత రాజ్యాంగం రక్షించేందుకు రాహుల్ గాంధీ పంచ్ న్యాయ్ లో పార్టీ ఫిరాయింపులు నిరోధించాలి అన్న నిబంధన రాష్ట్రంలో కూడా అమలు చేసేలా కృషి చేయాలి.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.రాష్ట్రంలోనీ అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది.ప్రతి అర్హుడైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు జీవన్ రెడ్డి కృషి చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనోధైర్యం కోల్పోవద్దు.కష్ట సుఖాల్లో అండగా నిలిచే జీవన్ రెడ్డి వెంట ఉంటామని ముక్తా కంఠం తో నిందించారు. జీవన్ రెడ్డియే మా బలం.బలగం.మా గుండె ధైర్యం. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తాం అని నాయకులు, కార్యకర్తలు నినదించారు.అల్లిపూర్ అభివృద్ధికి జీవన్ రెడ్డి ఎనలేని కృషి చేశారు.ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలని మొదటిసారిగా రాయికల్ లో ప్రతిపాదించిన ఘనత జీవన్ రెడ్డిదే.ప్రజల మధ్య ఉండే ప్రజల మనిషి.ఏ సమస్య ఉన్న నేనున్నాను అంటూ భరోసా ఇస్తున్నారని అన్నారు.జీవన్ రెడ్డి నాలుగు దశాబ్దాలుగా జగిత్యాల జిల్లా ప్రజలు తన కుటుంబంగా ప్రజల సేవ చేస్తున్నారు.ఆపదలో ఉన్న వారికి నేనున్నాను అని భరోసా ఇస్తున్న ప్రజా నాయకుడు జీవన్ రెడ్డి.కండువా వేసుకునేందుకు భయపడే వారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదని నినదించారు.రాహుల్ గాంధీ భారత జోడో యాత్ర చేపట్టి దేశ వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి,ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతున్నదని, రాజ్యాంగ రక్షణ కోసం రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారు.స్థానిక సంస్థల్లో నిజమైన కార్యకర్తలకు న్యాయం జరగకపోతే సహించేది లేదు.కాంగ్రెస్ అంటే జీవన్ రెడ్డి.జగిత్యాల అంటే జీవన్ రెడ్డి అనేలా అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో నిలిచారు.పదేళ్ల నుండి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారు. తెలంగాణ బిల్లు సభలో ప్రవేశ పెడితే కేసీఆర్ సభలో లేరు.త్యాగాలు ఒకరివి భోగాలు ఒకరివి అయ్యాయి..సిద్ధాంతం బతకాలి అంటే..జీవన్ రెడ్డి నాయకత్వంలో పని చేయాలి..అన్ని వర్గాల ప్రజలకు జీవన్ రెడ్డి నాయకుడు.జెండాలు మోసిన వారికే పార్టీ న్యాయం చేస్తుంది.. జీవన్ రెడ్డి జాతీయ స్థాయి నాయకులు.రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలి.. రూపాయి నీ ప్రపంచానికి పరిచయం చేసింది జగిత్యాల జిల్లా.జగిత్యాలలో దోపిడికి వ్యతిరేకంగా జైత్ర యాత్ర జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం బీసీ కుల గణన చేపట్టింది. బీసీ ల హక్కుల సాధన కోసం మొదటగా జీవన్ రెడ్డి అండగా నిలిచారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్ళాలని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో గోపి రాజిరెడ్డి, గోపు మాధవి, గంగారెడ్డి, తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, ధర రమేష్ బాబు, మాసర్తి రమేష్, తలారి రాజేష్, వెంకట రెడ్డి, మ్యకల రమేష్, కొయ్యడ మహిపాల్, దూలురి సాయి, తంగళ్ల రమేష్, బండ శంకర్, జున్ను రాజేందర్, భేతీ పూర్ణచందర్ రెడ్డి, గొంటి మొగిలి,రాధకిషన్, బీరం రాజేష్, గుండా మధు, నల్ల స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పూర్తి పరిష్కారమే

# లక్ష్యంగా భూ భారతి చట్టం

**పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం**

**భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి)**
భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు.భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి, తహసీల్దార్లు, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.